దుక్కులు దుక్కులు దున్నారంట ఏమిదుక్కులు దున్నారంట
రాజుగారితోటలో జామదుక్కులు దున్నారంట
ఆనాటిఅక్కలారా, చంద్రగిరిభామల్లారా, భామలగిరి గొబ్బియ్యళ్ళో గొబ్బియ్యళ్ళో

విత్తనం విత్తనం వేసారంట ఏమివిత్తనం వేసారంట
రాజుగారి తోటలో జామవిత్తనం వేసారంట ॥ఆనాటి॥

మొక్కమొక్క మొలిచిందంట ఏమిమొక్క మొలిచిందంట
రాజుగారితోటలో జామమొక్క మొలిచిందంట ॥ఆనాటి॥

మొగ్గమొగ్గ తొడిగిందంట ఏమిమొగ్గ తొడిగిందంట
రాజుగారి తోటలో జామమొగ్గ తొడిగిందంట ॥ఆనాటి॥

పువ్వుపువ్వు పూసిందంట ఏమిపువ్వు పూసిందంట
రాజుగారి తోటలో జామపువ్వు పూసిందంట ॥ఆనాటి॥

పిందపింద వేసిందంట ఏమిపింద వేసిందంట
రాజుగారి తోటలో జామపింద వేసిందంట ॥ఆనాటి॥

కాయకాయ కాసిందంట ఏమికాయ కాసిందంట
రాజుగారి తోటలో జామకాయ కాసిందంట ॥ఆనాటి॥

పండుపండు పండిందంట ఏమిపండు పండిందంట
రాజుగారి తోటలో జామపండు పండిదంట ॥ఆనాటి॥

Scanned with OKEN Scanner